జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, మార్చి 26, 2026 పేజీలు: 5





## సలేశ్వరం జాతరకు పకడ్బందీగా
# ఏర్పాట్లు చేయాలి

- ఏప్రిల్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు సలేశ్వరం జాతర
-గర్భిణీ మహిళలు, వృద్ధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న భక్తులు సలేశ్వరం జాతరకు రాకండి
- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ మార్చి 25**
**( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ఏప్రిల్ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జరిగే సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, డి. ఎఫ్. ఓ రేవంత్ చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా

-మిగతా 2లో..

# సౌరశక్తి వైపు అడుగులు

-పీఎం సూర్య ఘర్ ప్రచార రథం ప్రారంభం
- సబ్సిడీలతో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ పిలుపు



## ఇసుక అక్రమాలపై కలెక్టర్
# హెచ్చరిక

- ఆన్‌లైన్ బుకింగ్ తప్పనిసరి
- క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, సీసీటీవీ నిఘా బలోపేతం




**మహబూబ్‌నగర్, మార్చి 25**
**(ప్రజా జ్యోతి బ్యూరో)**

జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశంలో ఇసుక బుకింగ్, సరఫరా, అక్రమ రవాణా నియంత్రణపై సమగ్రంగా సమీక్షించి మార్గదర్శకాలు జారీ చేశారు. మండలాల వారీగా “మన ఇసుక వాహనం” ద్వారా ఇసుక బుకింగ్, కూపన్ల జారీ (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్) మరియు సరఫరా పరిస్థితులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 1 నుంచి 100 శాతం ఇసుక సరఫరా

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన
# ఆహారం అందించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి మార్చి 25.**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పెబ్బేరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది మరియు ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెస్ కమిటీ విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, పాఠశాలకు సరుకులు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఆహార పదార్థాల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.

-మిగతా 2లో..

## అర్హులైన వారందరికీ బ్యాంకర్లు
# రుణాలు అందించాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల మార్చి 25**

జిల్లాలో ప్రాధాన్యత రంగ రుణాల లక్ష్య సాధనలో బ్యాంకులు ముందుండాలని, బ్యాంకుల సహకారంతోనే అర్హులైన వారంతా రుణాలను సద్వినియోగం చేసుకోగలుగుతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

# సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఈసారి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అందుకు తగ్గట్టు ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ నుంచి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు 3 రోజుల పాటు భక్తులను అనుమతిస్తున్నట్లు, ఫారహాబాద్ నుంచి లోపలికి అనుమతించడం.జరుగుతుందన్నారు, భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు.

జాతరకు వచ్చే భక్తులకు ప్రమాద వశాత్తు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అటవీ శాఖ సిబ్బందితో కలిసి పోలీస్ శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని రాత్రి వేళల్లో నడిచే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మధ్య మధ్యలో సోలార్ లైట్లును ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సులు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట డిపో నుంచి భక్తుల సౌకర్యార్థం విరివిగా బస్సులను ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ డిఎం ను కలెక్టర్ ఆదేశించారు.

వైద్య శాఖ తరపున పలు చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సిబ్బందీని, అంబులెన్స్ లను 24 గంటలు పర్యవేక్షణ జరిపేలా ఏర్పాటు చేయాలని కింద గుండం దగ్గర వైద్య సిబ్బంది అన్ని రకాల సదుపాయాలతో సంసిద్ధంగా ఉండాలని డిఎంహెచ్ఓను, కలెక్టర్ ఆదేశించారు. అధిక సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని, వేసవి కాలంలో కావున భక్తులకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్ డబ్ల్యూయస్ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. సలేశ్వరం జాతరకు వచ్చే వాహనాలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, వాహనాల అనుమతి తదితర అంశాలను పోలీస్, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా అడవిలో ప్లాస్టిక్ వినియోగించకుండా చూడాలని, రెండు రోజుల్లో అన్ని శాఖల



అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తాను కూడా పర్యటించి, పకడ్బందీ ఏర్పాట్లు జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా సలేశ్వరం జాతరకు గర్భిణీ మహిళలు, శ్వాసకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు సలేశ్వరం జాతరకు రాకుంటే మంచిదని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని టాపిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అందుకు అధికారులు కమిటీ సభ్యులు చెంచు సంఘాల నాయకులు పోలీస్ శాఖకు సహకారాలు అందించాలని, సలేశ్వరం జాతరను అత్యంత పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ, వివిధ శాఖల అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులు, చెంచు సంఘాల నాయకులు లింగస్వామి, గురువయ్య, ఈర్లపెంట సర్పంచ్ శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై కి ఘన సన్మానం



**చిన్నంబావి, మార్చి 25 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పి. రామన్ గౌడ్‌ను కొప్పునూర్ గ్రామ ఉప సర్పంచ్ అగ్గన్న గారి సుదర్శన్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా ఎండాకాలం నేపథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మండలాన్ని శాంతి భద్రతల పరంగా ఆదర్శంగా నిలబెట్టాలని ఆకాంక్షిస్తూ నూతన ఎస్ఐకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంకుమీది చక్రధర్ రెడ్డి, కేశిరెడ్డి శ్రీను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమాలపై కలెక్టర్ హెచ్చరిక

"మనఇసుక వాహనం" ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే జరగాలని స్పష్టం చేశారు. గతంలో గుర్తించిన 16 ఇసుక రీచ్‌లలో ప్రస్తుతం రెండు మాత్రమే పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. అడ్డాకల్ మండలం కన్మనూర్, మూసాపేట మండలం పోల్కాంపల్లి రీచ్‌లలో ఇసుక బుకింగ్ జరుగుతోందని పేర్కొన్నారు. మిగతా 14 రీచ్‌లను కూడా త్వరగా ఆన్‌లైన్ విధానంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు మండల స్థాయిలో తహశీల్దార్లు, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తనిఖీల్లో స్వాధీనం చేసిన వాహనాలు, అక్రమ డంప్‌లు, విధించిన జరిమానాల వివరాలను ఇసుక వాట్సాప్ గ్రూప్‌లో నిరంతరం అప్డేట్ చేయాలని ఆదేశించారు.

ఇకపై అన్ని ఇసుక బుకింగ్‌లు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని స్పష్టం చేస్తూ, వచ్చే సమీక్ష సమావేశానికి ప్రతి తహశీల్దార్ తమ మండలాల్లో జరిగిన బుకింగ్‌లు, అక్రమాలపై తీసుకున్న చర్యల పూర్తి వివరాలతో హాజరు కావాలని సూచించారు.

మీడియాలో వచ్చిన నెగిటివ్ వార్తలపై వెంటనే స్పందించి, వాస్తవాలను తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యాత్మక ఇసుక రీచ్‌లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి మండలంలో అవసరమైన ఇసుక పరిమాణంపై సమగ్ర సమాచారం సేకరించి అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక బుకింగ్, సరఫరాపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, వచ్చిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి హరిప్రియ, అదనపు ఎస్పి ఎన్.బి. రత్నం, జడ్పి సీఈఓ ఇన్‌చార్జ్ వెంకట రెడ్డి, ఆర్డీవో నవీన్, జిల్లా మైన్స్ శాఖ ఏ.డి. గోవిందరాజులు, తహశీల్దార్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సౌరశక్తి వైపు అడుగులు

మహబూబ్‌నగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి బ్యూరో)

పి.ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ప్రచార రథాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమం ద్వారా సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, ప్రతి ఇంటికి స్వయం విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకొని అవసరమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. హరిత ఇంధన వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సోలార్ వ్యవస్థల ద్వారా ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను విద్యుత్ గ్రిడ్‌కు విక్రయించి అదనపు ఆదాయం పొందే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఇడ్కో డీఎం కె. మనోహర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ బ్యాంకర్లు రుణాలు అందించాలి

బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా డిసిసి డిఎల్ఆర్సి కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన, ఇతర రుణ లక్ష్యాలపై బ్యాంకింగ్ పనితీరును సమీక్షిస్తూ, అన్ని బ్యాంకులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రుణాల మంజూరులో సమతుల్యత అవసరమని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న రుణాలు సద్వినియోగం అయ్యేలా పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం ఈజిపి, ముద్ర, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్, తదితర రుణాల లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఈనెల 31 లోగా పిఎంఎఫ్ఎంఈ లోన్స్ మంజూరు చేసి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యతపై గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపుల్లో పాల్గొనే వారి సంఖ్య తక్కువగా ఉందని, పెద్ద ఎత్తున పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సదుపాయాలను మరింత విస్తరించాలని సూచించారు. బ్యాంకింగ్ అవుట్లెట్స్, ఏటీఎంల సంఖ్యను జిల్లాలో ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రుణాల విషయంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, రైతులకు సులభంగా రుణాలు అందేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ గృహాల నిధుల నుండి బ్యాంకర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించి రికవరీ చేయరాదని సూచించారు. పేద ప్రజలకు, మహిళా సంఘాలకు ఆర్థికంగా అభివృద్ధి పరిచే విధంగా అన్ని రంగాలలో బ్యాంకర్లు అధికారులు సమన్వయంతో పనిచేసి రుణాలు అందించాలన్నారు. అనంతరం నాబార్డ్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ, అనుబంధ రంగాల రుణాల లక్ష్యాలపై, ఇతర అంశాలపై ముద్రించిన పిఎల్ పి (పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్) పుస్తకాలను కలెక్టర్ బ్యాంకర్లతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో ఆర్బిఐ ప్రతినిధి లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ డీడీఎం మోహన్ రెడ్డి, ఎల్డిఎం శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ప్రతిష్ట..... గరుడ స్తంభం





**కొల్లాపూర్ మార్చి 26 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం పరిధిలో ఉన్న సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామిగుడి ప్రతిష్ట గరుడ స్తంభం ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుండగా అపశృతి చోటు చేసుకున్నది. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కళ్ళల్లో వత్తులు వేసుకుని ఉపవాసాలు ఉండి నియమా నిధిష్టతో భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలుమూడు రోజులుగా వేద పండితుల బ్రాహ్మణులతో వేదమంత్రాలు మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి. బుధవారం రోజు వీరాంజనేయ అభయాంజనేయ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించే కార్యక్రమం జరుగుతున్న సమయంలో గజస్థంభం మధ్యలో రెండు భాగాలు గా విరిగిపోయింది. అనంతరం ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికిదాత గజస్తంభం దాత కురువం దాస్ మల్లేష్ 75 లక్షలను గుడికి విరాళం అందజేశారు అదేవిధంగా గరుడ స్తంభానికి నాలుగు లక్షల 50 వేల రూపాయలు విరాళం అందజేసిన దాత కురువం దాస్ మల్లేష్, గజ స్థంభం ఎత్తు 35 అడుగులు, వెడల్పు మూడు అడుగులు.ఆస్తంభానికి విరాళం నాలుగు లక్షల 50 వేల రూపాయలు ఇచ్చిన కురువం దాస్ మల్లేష్, సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టకు చూడడానికి వచ్చిన చుట్టుముట్టు పక్కన గ్రామాల నుంచి వేలాది జనము ఆంజనేయ స్వామిని దర్శనం తీసుకోవడానికి తరలివచ్చిన భర్త జనం. బుధవారం రోజు వీరాంజనేయ అభయ ఆంజనేయస్వామిని గుడిలో విగ్రహాన్ని ప్రతిష్ట జరిగిన తరుణంలోనే గరుడ స్తంభని క్రేనుల సహాయంతో గజ స్తంభాన్ని నిలబెడుతుంటే రెండు భాగాలుగా విరగడం గ్రామానికి అపశృతి ఉంటుందని చూడడానికి వచ్చిన భక్తుల మాటలు అనుమానాలు, బుధవారం రోజు సోమశిల లో ఆంజనేయ స్వామి గుడి విగ్రహం ప్రతిష్ట జరుగుతున్న కార్యక్రమానికి చూడడానికి వచ్చిన చుట్టుముట్టు పక్కల గ్రామాల ప్రజలు. గజ స్తంభాన్ని రెండు క్రేనులతో సహాయంతో పట్టాలతో స్తంభానికి గట్టిగా కట్టి క్రేనుల సహాయంతో పైకి లేపగా గజస్తంభం లేపుతుండగా రెండు భాగాలుగా విరిగినది, అక్కడి నుండి భక్తులు పగిలిపోయారు.విరిగిన గజ స్తంభాన్ని చూసిభక్తులు రకరకాలుగా మాటలాడడం అలజడి మొదలైంది. ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రజలు ఒక నిర్ణయం తీసుకొని మరల ఈ రోజే ఇదే ముహూర్తం ముగించే లోపు గజస్తంభాన్ని ఇంకొకటి తీసుకువచ్చి ప్రతిష్టించాలని గ్రామ కమిటీ ప్రజలు అనుకున్నారు. అనంతరం సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని చూడడానికి వచ్చిన బంధువులకు చుట్టాలకు పసుపు కుంకుమ శిరషారాలు పెట్టి ఒడిబియాలు పోయవచ్చు అని వేద పండితులు అయ్యవారు భక్తులకు ప్రజలకు వివరించారు. ఈరోజు రాత్రి 12 గంటల వరకు అయినా సరే ఆంజనేయ స్వామి గుడి ముంగట గజ స్తంభాన్ని ప్రతిష్టించవచ్చు అని వేద మంత్రాలు చదివిన పండితులు, పురాణాలు చదివిన పండితులు వచ్చిన పూజారులు వివరించారు.

# వ్యర్థలతో అద్భుతాలు : డీఈవో డాక్టర్ గోవిందరాజ్





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 25( ప్రజా జ్యోతి)**
తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్ భాగంగా బుధవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జిల్లాస్థాయి వ్యర్థాలతో సంపద ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ జిల్లా స్థాయిలో పోటీలలో 8 9 తరగతి విద్యార్థులు పాల్గొని 13 మండలాల నుండి మొత్తము (60 ) విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు వ్యర్థాలతో ఆకర్షణమైన వస్తువులు తయారు చేసి ప్రదర్శించినారు ఎకో క్లబ్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి పోటీల ప్రధాన ఉద్దేశం మనము నిత్యం వాడే ప్లాస్టిక్ థర్మకోల్ గాజు, కొబ్బరి పీచు వాటర్ బాటిల్స్ అగ్గిపుల్లలు క్లాత్ ఆవు పేడ మట్టికర్ర ముక్కలతో ఎన్నో రకాల వస్తువులను తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో వివిధ రకాలైన వస్తువులను అద్భుతంగా తయారు చేసి ప్రదర్శించడం జరిగింది ఇదేవిధంగా విద్యార్థులు వ్యర్థ పదార్థాలను ఉపయోగించి బొమ్మలు తయారుచేసి ఇంట్లో అలంకరణగా ఎంతో ఉపయోగపడుతుంది దీనివల్ల పర్యావరణాన్ని ఎంతో కాపాడిన వాళ్ళము అవుతామని తెలియజేశారునేషనల్ గ్రీన్ క్రాప్ కోఆర్డినేటర్ హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీర్జాపూర్ మండలం కోస్గి పి అఖిల డి మనిషా 1000 రూపాయలు గెలుపొందినారు గైడ్ టీచరుగా వాళ్ల మల్లేష్రెండో బహుమతి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోగారం మండలం గుండు మాల్ విద్యార్థులు కీర్తి ప్రియ బి అక్షిత 800 రూపాయలు గెలుపొందినారు గైడ్ టీచరుగా రేణుక మూడో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థులు గౌతం రితేష్ 500 రూపాయలు గెలుపొందినారు గైడ్ టీచరుగా వెంకటేష్ మరియు ప్రశంసా పత్రము మెమొంటోలను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోమండల విద్యాధికారి బాలాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి జనార్దన్ రెడ్డి రాములు హరి గోవింద్ సక్సేన మరియు వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు పాల్గొన్నారు న్యాయ నిర్ణయితలుగా అర్జున్ రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీలత రెడ్డి



**మల్దకల్ మార్చి 25(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్గా శ్రీలత రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆమె గతంలో హైదరాబాదులోని ఎం.ఏ.ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్గా పనిచేస్తూ,ఇటీవల పదోన్నతి పొంది మల్దకల్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మల్దకల్ జూనియర్ కళాశాలకు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.స్వయంభూ తిమ్మప్ప స్వామి ఆశీస్సులు,ప్రభుత్వ సహకారం,స్థానిక ప్రజాప్రతినిధులు, అధ్యాపకుల సహకారంతో కళాశాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు,తల్లిదండ్రులు కూడా కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు ఆమెను శేషవస్త్రంతో సత్కరించారు.నూతన ప్రిన్సిపాల్గా బాధ్యతలు చేపట్టిన శ్రీలత రెడ్డికి కళాశాల పూర్వ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు:మంత్రి ఉత్తమ్

**గద్వాల మార్చి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్,ఎల్పీజీ కొరత ఏర్పడే పరిస్థితి లేదని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్లోని కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలను ఆధారంగా చేసుకుని ఇంధన కొరత ఉందనే ప్రచారాన్ని ఆయన ఖండించారు.రాష్ట్రంలో రానున్న మూడు నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని,ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురికావద్దని తెలిపారు.ఇండియన్ ఆయిల్,భారత పెట్రోలియం,హిందుస్థాన్ పెట్రోలియం సంస్థలు ఇంధన సరఫరాను గణనీయంగా పెంచాయని చెప్పారు.ప్రస్తుతం డిమాండ్ కంటే సరఫరా అధికంగా కొనసాగుతోందని,బుధవారం 17,246 కిలోలీటర్ల డిమాండ్కు17,898 కిలోలీటర్ల సరఫరా జరిగిందని,అదనంగా నిల్వలు ఉన్నాయని వివరించారు.అలాగే అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధన నిల్వలతో పాటు 1,200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని తెలిపారు.వదంతుల కారణంగా వినియోగదారులు అధికంగా కొనుగోళ్లు చేయడంతో డిమాండ్ తాత్కాలికంగా పెరిగినప్పటికీ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని చెప్పారు.కొన్ని బంకులకు ట్యాంకర్లు ఆలస్యంగా చేరడం వల్ల మాత్రమే "నో స్టాక్" బోర్డులు కనిపిస్తున్నాయని, వాస్తవానికి కొరత లేదని స్పష్టం చేశారు.పెట్రోల్,డీజిల్ను కంటైనర్లలో నిల్వ చేయడం చట్టవ్యతిరేకం మాత్రమే కాకుండా ప్రమాదకరమని హెచ్చరించారు.రాష్ట్రంలో 65 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయని,సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.హైదరాబాద్లో 596 పెట్రోల్ బంకులు సాధారణంగా పనిచేస్తున్నాయని,రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని పేర్కొన్నారు.ఎల్పీజీ గృహ వినియోగానికి సరిపడా అందుబాటులో ఉందని,అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో స్వల్ప సమస్యలు ఉన్నాయని తెలిపారు.అక్రమ వినియోగంపై చర్యలు తీసుకుంటూ 2,952 కమర్షియల్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా,అవసరానికి మించి కొనుగోళ్లు చేయకుండా సహకరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

# మంత్రి చొరవతో గూడెం - చిన్నంబావి బీటీ రోడ్డు పనులు వేగం

**చిన్నంబావి, మార్చి 25 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలం నుంచి గూడెం, బెక్కెం, మియాపూర్ గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు పనులు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, ఎస్. వెంకటస్వామి పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ రహదారి నిర్మాణంతో పాటు కాశిరెడ్డి వాగుపై పెన్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టడం పట్ల మూడు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనుల కోసం మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండల, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటి వరకు వర్షాకాలంలో రోడ్డు దుస్థితి కారణంగా విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అత్యవసర పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లడం కూడా కష్టంగా మారేది. మట్టి రోడ్డు కారణంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడినట్లు గ్రామస్థులు తెలిపారు.ఈ రహదారి ద్వారా కస్తూర్బా పాఠశాల మరియు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సౌకర్యం కలగనుంది. రోడ్డు నిర్మాణంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం



చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ నాయుడు, మేకల బాలస్వామి, శివుడు, మహేష్, బుచ్చన్న, కుర్మయ్య, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు గ్రామాల ప్రజలు, పెద్దలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్ఐ రామన్ గౌడ్



**చిన్నంబావి మార్చి 25(ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర బుధవారం సాయంత్రం స్థానిక మండల ఎస్ఐ రామన్ గౌడ్ వాహనాల తనిఖీ చేపట్టారు.వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ఆర్ సి తప్పనిసరిగా ఉండాలని అలాగే తమ ప్రాణాలను కాపాడుకోవడానికి సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్సై అన్నారు.ప్రపంచంలో ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదని మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని ఎవరైనా ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

# అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహణ







## అయ్యవారిపల్లిలో గణపతి-ఆంజనేయ-నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట ఘనంగా

**చిన్నంబావి, మార్చి 25(ప్రజాజ్యోతి)**

చిన్నంబావి కేంద్రంలోని అయ్యవారిపల్లి గ్రామంలో గణపతి, ఆంజనేయ స్వామి, నవగ్రహాల విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, ఈరోజు ప్రధాన కార్యక్రమంగా ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో కొండ సీతారాముల విగ్రహాల ఊరేగింపు బజాబజంత్రీల నడుమ ఉత్సాహంగా సాగింది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, బంధుమిత్రులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.పండుగ సందర్భంగా గ్రామ ఆడపడుచులకు ఒడిబియ్యం, చీరసారులు అందజేసి పసుపు-కుంకుమ కార్యక్రమం నిర్వహించారు. ముందురోజు నిర్వహించిన సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన గ్రామస్తులను ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మొత్తం మీద అయ్యవారిపల్లి గ్రామంలో భక్తి, ఆనందం కలగలిసిన వేడుకలు జరిగాయి.

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) 25:**

అలంపూర్ నియోజకవర్గ మానవపాడు మండల సర్పంచులు డిసిసి జనరల్ సెక్రెటరీ సిరాజ్బుధవారం సాయంత్రం హైదరాబాదులో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## మున్సిపల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్



**అలంపూర్,ఐజ (ప్రజాజ్యోతి) మార్చి 25:**

అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల మున్సిపాలిటీఅభివృద్ధిలో భాగంగా పనులు ప్రారంభించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్.ఐజ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి పథకం కింద 15 కోట్ల రూపాయల నిధులు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నిధులు తీసుకురావడంతో 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి తమ వార్డుకు సంబంధించిన అభివృద్ధి పనులకు 80 లక్షలతో టెండర్ నిర్వహించి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మహబూబ్ పాషా మద్దిలేటి,సులోచనమ్మ ,మైనర్ బాబు,చిన్న కృష్ణ ,పరిధి పురం యుగంధర్,మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ,త్వరలో మిగతా 6 వార్డులలో కూడా ఈ 15 కోట్ల రూపాయలను టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని పనులు పూర్తి చేయడం జరుగుతుంది వారు తెలిపారు.



# పట్టణ రూపురేఖలు మార్చేలా మున్సిపల్ బడ్జెట్

**అలంపూర్,ఐజ మండలం (ప్రజా జ్యోతి) మార్చి 25:**

అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల అయిజ మున్సిపాలిటీ కి అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం.సురేష్ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు సమక్షంలో బుధవారం 2026-27 సంవత్సరం కి బడ్జెట్ సమావేశం విజయవంతం.పట్టణ అభివృద్ధి దిశగా మున్సిపాలిటీకి కీలక నిర్ణయం తీసుకుంది. రూ10.63 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. పరిశుద్యం కోసం రూ 114.50హరితహారం కార్యక్రమం కోసం రూ 91లక్షలు, పార్కులు.వైకుంఠధామం అభివృద్ధికి రూ 70 లక్షలు కేటాయించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రూ 24.99 లక్షలు మంజూరు చేశారు.ఈ బడ్జెట్‌తో పట్టణంలో పచ్చదనం పెంపు,మౌలిక వసతుల మెరుగుదల సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. మున్సిపల్ చైర్మన్ సీఎం.సురేష్ మాట్లాడుతూ,అయిజ మున్సిపాలిటీ పట్టణ భివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తోందని,ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యతని తెలిపారు.

జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ..బడ్జెట్ నిధులను సక్రమంగా వినియోగించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు,వైస్ చైర్మన్ మాల నర్సింహులు,వార్డ్ కౌన్సిలర్లు,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీరామనవమికి ముస్తాబైన... మాచారం రామాంజనేయ ఆలయం

- కనుల పండువగా.. జరగనున్న సీతారాముల కళ్యాణం
- మూడు రోజులపాటు మాచార గ్రామంలో సందడి
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న అనుష ప్రాజెక్ట్ డైరెక్టర్
- నేటి నుంచి శ్రీరామ మందిరంలో కార్యక్రమాలు ప్రారంభోత్సవం



నాగర్ కర్నూల్ మార్చ్ 25( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ముస్తాబైన శ్రీరామ ఆంజనేయ ఆలయం. ఆలయంలో 25వ తేదీ నాడు గణపతి పూజ పుణ్య హ వాచకం తో మొదలై, కార్యక్రమాలు 27వ తేదీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి అండపల్లిజలంధర్ రెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా 27వ తేదీ నాడు శుక్రవారం సీతారామ కళ్యాణోత్సవానికి నియోజకవర్గంలోని ప్రజలందరూ హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా ప్రతి సంవత్సరం నిర్వహించే కళ్యాణోత్సవ కార్యక్రమానికి.. మాచారం గ్రామంలోని సీతారామాంజనేయ ఆలయం భక్తులు నిర్వాహకులు, అంగరంగ వైభవంగా పూల అంకరణలతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు, దీంతో ఆలయం దివ్యాంగ సుందరంగా శోభాయ మయంగా ఆలయం వెలసింది. కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక హాజరయ్య అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులు వ్యాఖ్యానించారు.

**కనుల పండుగ జరుగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవం:**
మాచారం గ్రామంలో అండపల్లి అండపల్లిజలంధర్ రెడ్డి... అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ అధినేత ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో వేల మంది భక్తుల నడుమ కళ్యాణం రమణీయం కమనీయంగా సాగనున్న కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. దీంతో పాటు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మాచారం గ్రామంలో ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. వచ్చే భక్తులకు మౌలిక



వసతులు పార్కింగ్ సౌలభ్యం తోపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తద్వారా భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

**బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు... భజన పోటీలు:**

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో సంస్కృతిక కార్యక్రమాలతో పాటు, భజన పోటీలు నిర్వహించడం జరుగుతుందని అందులో ప్రతిభ కనబరిచి గెలిచిన బృందాలకు మొదటి బహుమతిగా 30 వేల రూపాయలు రెండవ బహుమతిగా 20వేల రూపాయలు మూడవ బహుమతిగా పదివేల రూపాయలతో పాటు కన్సల్టింగ్ బహుమతులు అందజేయనున్నట్లు శ్రీ రామాంజనేయ ఆలయ నిర్మాత దాత అండపల్లి జలంధర్ రెడ్డి స్పష్టం చేశారు

**ఆలయంలో జరిగే కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి:**
తేదీ 25 బుధవారం సాయంత్రం గణపతి పూజ పుణ్యాహవాచనం మరియు తేదీ 26 గురువారం ఏడు గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం అలంకరణ.. తేదీ 27 శుక్రవారం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పునర్వాసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నమందు శాస్త్రోక్తముగా అంగరంగ వైభవంగా నిర్వహించే కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడును. అదేవిధంగా 25వ తేదీ నుండి 27 వరకు వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు భజన పోటీలు, స్వామివారికి తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు నిర్వహించబడును మాచారం గ్రామానికి భక్తులు అచ్చంపేట నుంచి మద్దిమడుగు ఆలయానికి వెళ్లే బస్సులు ఎక్కి ప్రయాణించి మాచర్ల గ్రామంలో స్టాఫ్ ఉంటుంది భక్తులు ఆ బస్సు రూట్లో ప్రయాణించి మాచారం గ్రామానికి చేరుకోవాలని నిర్వాహకులు భక్తులకు సూచించారు

## పేదల ఆత్మగౌరవానికి నూతన చిరునామా ఇందిరమ్మ ఇళ్లు



మహబూబ్‌నగర్, మార్చి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )
పేదల సొంత ఇల్లు కలను నిజం చేస్తూ, వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 26వ డివిజన్‌లో నిర్మించిన నూతన గృహాల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సాంబశివుడు ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడమే కాకుండా, వారి గౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రభుత్వ దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంగారి భరత్ కుమార్, వెంకటేష్ గౌడ్, ఎల్లంగారి పురుషోత్తం, పాతూర్ కుమార్, షకీల్, రవి కుమార్ పాల్గొన్నారు. అదనంగా కార్పొరేటర్ రఘు, సీనియర్ నాయకులు మైత్రి యాదయ్య తదితరులు హాజరై, లబ్ధిదారులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.నూతన గృహాలలో అడుగుపెట్టిన లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఈ ఇళ్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# గిరిజనుల పునరావాసానికి ప్రభుత్వం ముందడుగు

## - చెక్కుల పంపిణీ

నాగర్ కర్నూల్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల అభివృద్ధి, అటవీ వన్యప్రాణి సంరక్షణను సమన్వయం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లోని గిరిజన గ్రామాలకు చెందిన కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది..అందులో భాగంగా మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన మొత్తం 417 కుటుంబాలకు పునరావాసం కల్పించే దిశగా ముందడుగు పడింది. అసెంబ్లీ కౌన్సిల్ హాల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సమక్షంలో 14 మంది గిరిజన కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్కమాట్లాడుతూ, అమ్రాబాద్ అడవుల్లో శతాబ్దాలుగా ప్రకృతితో మమేకమై జీవిస్తున్న గిరిజనుల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నింపడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో అటవీ, వన్యప్రాణి సంరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఇది సాధారణ పరిపాలనా నిర్ణయం కాదు... చారిత్రాత్మక సామాజిక--పర్యావరణ సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. గిరిజన కుటుంబాలను స్వచ్ఛందంగా పునరావాసం చేయడం ద్వారా వారి జీవన..ప్రమాణాలు.మెరుగుపడటంతో పాటు పులులు సహ వన్యప్రాణులకు సహజ ఆవాసాలు తిరిగి లభిస్తాయని అన్నారు.ఈ ప్రక్రియ పూర్తిగా గిరిజనుల అభీష్టం మేరకే జరుగుతోందని చెప్పారు. ఎంపిక ప్రకారం రెండు విధాలుగా సహాయం అందిస్తున్నారు.160 కుటుంబాలకు ఒక్కొక్కరికి 15 లక్షల నగదు పరిహారం 257 కుటుంబాలకు నాగర్‌కర్నూల్



జిల్లా బచారం వద్ద ఆధునిక గృహ వసతితో పాటుగా 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇస్తున్నామని తెలిపారు.
సార్లపల్లి, కుడిచింతలబైలు, తాటిగుండాలపెంట, కొల్లంపెంట గ్రామాలకు చెందిన కుటుంబాల అభివృద్ధికి మొత్తం రూపాయలు 62.55 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రూపాయలు24 కోట్లు నగదు పరిహారం కోసం, మిగతావి 38.55 కోట్లు గృహ వసతి కోసం.. వినియోగిస్తున్నామన్నారు. బచారం వద్ద ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు."ఇది కేవలం ఇళ్ల మార్పిడి కాదు... జీవన మార్పిడి" అని మంత్రి స్పష్టం చేశారు. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, ప్రతి కుటుంబానికి వ్యవసాయ భూమి కూడా కల్పించనున్నట్లు తెలిపారు.గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, అంగన్‌వాడీలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలు, నైపుణ్యాభివృద్ధి



కేంద్రాల ద్వారా వారి ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేస్తామని తెలిపారు.నగదు పరిహారం కింద ఇచ్చే 15 లక్షలు దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు.ఈ నిర్ణయం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరించబడుతుందని, పులులు సహా వన్యప్రాణులు స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. పులుల సంఖ్య పెంపుకు కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు.
బచారం వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీని అన్ని మౌలిక వసతులతో మోడల్.గ్రామంగాతీర్చిదిద్దుతున్నామని మంత్రి వివరించారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, రైతు వేదికలు వంటి అన్ని సదుపాయాలు ఒకేచోట అందుబాటులో ఉంటాయని తెలిపారు.పీసీసీఎఫ్ డా. సువర్ణ మాట్లాడుతూ, ఈ పునరావాసం అటవీ సంరక్షణకు కీలకంగా మారుతుందని చెప్పారు. గిరిజనుల అభివృద్ధి, వన్యప్రాణి సంరక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా అటవీ సంరక్షణకు కూడా దోహదపడే సమగ్ర కార్యక్రమంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీ కృష్ణా, రాజేష్ రెడ్డి, పీసీసీఎఫ్( వైల్డ్ లైఫ్) వినయ్ కుమార్, సీసీఎఫ్ క్షితిజ, సీఎఫ్ సునీల్ హిరామత్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, రంగారెడ్డి డి ఎఫ్ ఓ రోహిత్ గోపిడి , నాగర్ కర్నూల్ డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు..